Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 95 | THURSDAY 13.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 95 | గురువారం 13. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

జగన్‌కు రాజకీయ...

## భవిష్యత్ లేదు..

విజయ సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు..!



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ కోటరీ ఉందని.. దాంతో ఆయనకు తీవ్ర నష్టం జరుగుతుందని, దాని నుంచి బయటపడకపోతే రాజకీయ భవిష్యత్ ఉండదని ఆ పార్టీ మాజీ నేత విజయ సాయిరెడ్డి అన్నారు. కాకినాడ పోర్టులో వాటాలను అక్రమంగా బదిలీ చేయించుకున్నారనే కేసులో విజయవాడ సీఐడీ రీజనల్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌సీపీలో తనను ఎదగకుండా కొందరు కిందకు లాగారని మిగతా 2 లో

టీచర్లకు ఇక

## యాప్‌ల భారం ఉండదు

: మంత్రి నారా లోకేశ్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాష్ట్ర విద్యా వ్యవస్థలో సంస్కరణలపై శాసనమండలిలో నేడు స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇకపై ఏపీలో టీచర్లకు యాప్ ల భారం ఉండదని స్పష్టం చేశారు. ఉధ్యాయులపై గతంలో పెట్టిన కేసులను ఎత్తివేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యాశాఖను నిర్లక్ష్యం చేసిందని, దాని ఫలితంగానే విద్యార్థులు నైపుణ్యాలను కోల్పోయారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించి, మిగతా 2 లో



అందరికి తెలిసిందే...

# జగన్ బాగోతం..

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి నిన్నటి వరకూ ఇదే సభలో ముఖ్యమంత్రిగా ఉన్నారని మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి సీఎం విమర్శలు గుప్పించారు. ఇచ్చిన ఆస్తి విషయంలోనూ కోర్టుకు వెళ్లి వెనెక్కి ఇవ్వాలని అడిగారంటూ చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**ఇది సజీవ సాక్ష్యం.. :**

మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తున్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు.

**ఆడ కండక్టర్‌లు.. శభాష్.. :**

స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్ళకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు. దీపం 2 కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలు లేని ఊరూ లేదు, ఇల్లు లేదన్నారు. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**అమరావతి మహిళల ఉద్యమంపై.. :**

అయిదు సంవత్సరాలు అమరావతి మిగతా 2 లో

గవర్నర్లు మారారు తప్ప.. ప్రసంగాలు...

## మారలేదు

: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్,**చిత్తూరు ఎక్స్‌ప్రెస్:** అసెం బ్లీలో గతేడాది గవర్నర్ ప్రసంగానికి.. ఈ సారి గవర్నర్ ప్రసంగానికి తేడా ఏం లేదని.. గవర్నర్లు మారడం తప్ప.. ప్రసంగాలు మారలేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శి ంచారు. చేయనివి చేసినట్లు, ఇవ్వని ఇచ్చినట్లుగా అబద్ధాలు, అవాస్తవాలతో కూడిన ప్రసంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ ం గవర్నర్‌తో చెప్పించిందన్నారు. గవర్నర్ ప్రసంగంపై మాజీ మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లా... మిగతా 2 లో ...ర



రాష్ట్ర వైద్య, విద్యను కూడా...

## భ్రష్టు పట్టించారు

అయ్యా అప్పుల రెడ్డి.. మొత్తం ముంచేశారుగా.. జగన్‌పై మంత్రి ఫైర్

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ ::** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫైర్ అయ్యారు. జగన్‌ను అప్పుల రెడ్డి అని సంభోదిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు ఏపీ మంత్రి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన అప్పుల రెడ్డి వైఎస్ జగన్.. రాష్ట్ర వైద్య విద్యను కూడా భ్రష్టు పట్టించారంటూ మండిపడ్డారు. జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం ఏపీకి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, గ్రాంట్లు, రుణ రూపంలో రూ. 4900 కోట్లిచ్చిందన్నారు. చేతకాని నాటి సీఎం జగన్ పులివెందులతో సహా, ఒక్క కాలేజీకి కూడా కావలసిన వసతులు పూర్తి చెయ్యలేదన్నారు. ఖర్చు పెట్టాల్సిన మొత్తం రూ. 8,480 కోట్లలో కేవలం 15% మాత్రమే నాలుగేళ్లలో మిగతా 2 లో



ప్రతిపక్షంలో కూర్చోవటం...

## కొత్తకాదు..: జగన్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15 ఏళ్లు అవుతుందని.. ప్రజల కష్టాల నుంచి పుట్టిన పార్టీ అని.. ప్రతిపక్షంలో కూర్చోవటం కొత్తకాదని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ప్రతిపక్షంలో ఉన్నామని, కన్నుమూసి కన్ను తీరిచేలోపు ఏడాది గడిచిందని, మరో మూడు, నాలుగేళ్లు గడిస్తే వచ్చేది వైసీపీనేనని అన్నారు. గత వైసీపీ పాలనలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్నామని, వైసీపీ ఏదైనా చెప్పిందంటే చేస్తుందన్న నమ్మకమని ఆయన అన్నారు. విద్యా దీవెన, వసతి దీవెనకు సంబంధించి ఇవాళ యాధృచ్ఛికంగా నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి మిగతా 2 లో

తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు...

## పునాదులుగా మారారు

నిరుద్యోగ సమస్య ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందన్న రేవంత్ రెడ్డి

కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న ముఖ్యమంత్రి

ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్న

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణ ఉద్యమానికి నిరుద్యో గులు పునాదులుగా మారారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ సమస్య అంశం తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర ఎంతో ఉం... మిగతా 2 లో



# సంపాదకీయం

## సురక్షిత మంచినీరు ఎండమావేనా...?

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది.దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది.ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందిఅధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది.2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

## తెలంగాణ ఉద్యమానికి...

చేసుకున్నారు. కానీ గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదని అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను గతంలోనే చెప్పానని, ఇప్పుడు అదే నిజమైందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50 వేలకు పైగా నియామకాలు చేపట్టిందని తెలిపారు. నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లను విప్పుతూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో సంతలో సరకులా ప్రశ్నాపత్రాలను అమ్మారని ఆరోపించారు. 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 36.7 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ. 25 వేల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 1 లక్ష వరకు ఖర్చవుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలని సూచించారు. బడ్జెట్‌లో విద్యాశాఖకు ప్రాధాన్యత ఇచ్చామని, అందుకే రూ.21,650 కోట్లు కేటాయించామని చెప్పారు.

## గవర్నర్లు మారారు తప్ప..

ప్రభుత్వ పాలనా వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనమన్నారు. రేవంతు అబద్దాల ప్రచారాన్ని నమ్మించేందుకు గవర్నర్‌ను వాడుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. గవర్నర్ మహాత్మా గాంధీ చెప్పిన మాటలతో 32 పేజీల ప్రసంగం మొదలు పెట్టారని.. 'నిన్ను నువ్వు కనుగొనడానికి అత్యుత్తమ మార్గం ఇతరుల సేవలో నిమగ్నమవ్వడమే' అని.. నిజానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం ఢిల్లీ, చంద్రబాబు సేవలో నిమగ్నం అయ్యాడని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్ అన్నారని.. ఎవరి లైవ్స్ ట్రాన్స్ ఫార్మ్ చేశారని ప్రశ్నించారు.

**ప్రజలు అభివృద్ధి చెందాలి.. కాంగ్రెస్ మంత్రులు కాదు..** లగచర్ల, న్యాల్కల్, అశోక్‌నగర్‌లో రైతులను, నిరుద్యోగులను పోలీసులతో కొట్టించడం, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఇదేనా మీరు చెప్పిన ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్ అంటూ నిలదీశారు. ఇవాళ ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేసి ప్రజాపాలన పేరుతో పెద్ద ట్రాన్స్ ఫార్మేషన్ చేశారని ఎద్దేశా చేశారు. ఇంక్లూసివ్ డెవలప్‌మెంట్ అంటే అన్ని వర్గాల ప్రజల డెవలప్‌మెంట్ కావాలని.. అంతే గానీ కాంగ్రెస్ మంత్రులు, నాయకుల డెవలప్‌మెంట్ కాదంటూ చురకలంటించారు. 20శాతం కమీషన్లు తీసుకోవడమేనా? మీరు చెప్పిన ఇంక్లూసివ్ డెవలప్‌మెంట్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజల సేవ ఎక్కడిది.. స్వయం సేవా, ఢిల్లీ సేవలో రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం తరిస్తుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చారని.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టే చోట రాహల్ గాంధీ తండ్రి విగ్రహం పెట్టారని ఆరోపించారు. తెలంగాణ సంస్కృతి అభివృద్ధికి చేపట్టిన చర్యలుగా భావించాలా? అని ప్రశ్నించారు. వ్యవసాయం పెంచింది ఎవరు.. గొప్పలు చెబుతున్నది ఎవరు? అని నిలదీశారు.

**కోటి ఎకరాల మాగాణంగా మార్చింది కేసీఆర్ కాదా?**

34లక్షల ఎకరాల నుంచి కోటి ఎకరాల మాగాణంగా మార్చింది కేసీఆర్ కాదా? కాళేశ్వరం సహా ఇతర ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో అది సాధ్యమైందన్నది వాస్తవమన్నారు. గొప్పగా చెప్పిన 260 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రికార్డు కేసీఆర్ పదేళ్ల కృషితో సాధ్యమైందా? ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధ్యమైందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ అనేది పెద్ద బోగస్ అని, రూ.41వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి.. బడ్జెట్‌లో రూ.31వేల కోట్లు చెప్పి, 20వేలకోట్లు అంటూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తమని, సిగ్గులేకుండా రూ.12వేలకు తగ్గించారని.. దాన్ని గొప్పగా గవర్నర్ ప్రసంగంలో చెప్పుకున్నారని విమర్శించారు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తున్నామని పచ్చి అబద్ధాలు గవర్నర్‌తో చెప్పించారన్నారు. ఇప్పటి వరకు కనీసం రూపాయి అయినా ఎవరి ఖాతాల్లో అయినా పడిందా? అని ప్రశ్నించారు.

**రైతు వేదికలు కట్టింది ఎవరు?**

అసలు 566 రైతు వేదికలు కట్టింది ఎవరు ? అది కూడా మీ ఘనతేనా? అని నిలదీశారు. కేసీఆర్ చేసింది కూడా కేసీఆర్ ముందే మీ ఘనత గా చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. చేనేతలకు ఉన్న పథకాలన్నీ రద్దు చేసి.. వాళ్లను బలహీనం చేసి.. దెబ్బతీసి.. ఇప్పుడు కొత్త పథకాన్ని ప్రకటించారన్నారు. రుణమాఫీ, రైతు భరోసాలాగానే ఈ పథకం అమలు అంతేనా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి సన్నాలకు పరిమితం చేశారని, ఇంకా రూ.400కోట్లు పెండింగ్ ఉందని.. రూ.1200 కోట్లు ఇచ్చామనడం పచ్చి అబద్ధమన్నారు. మీరు ఏర్పాటు చేసిన వ్యవసాయ కమిషన్ ఏం చేసిందని.. యాసంగిలో పంటలు వేయకండి అని చెప్పిందని.. అంతకు మించి చేసిన పనేంటి అంటూ నిలదీశారు. 445 రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కనీసం రైతు బీమా డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు.

## అందరికి తెలిసిందే...

మహిళలు ఎంత వీరోచితంగా పోరాడారని... వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ ఫైర్ అయ్యారు. న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర చేస్తే వారికి భోజనం చేయడానికి హాలు ఇవ్వకుండా చేస్తే రోడ్డుపై భోజనాలు చేశారన్నారు. మహిళలు చూపిన చొరవవల్లే అమరావతి బ్రతికిందన్నారు. నేడు మరలా ఇక్కడ వారి త్యాగం మూలంగానే సమావేశాలు పెట్టుకోగలుగుతున్నామని.. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## జగన్‌కు రాజకీయ...

ఆరోపించారు. తన మనసులో జగన్‌కు సుస్థిరమైన స్థానం ఉందన్నారు. జగన మనసులో మాత్రం తనకు స్థానం లేదని.. అందుకే పార్టీ నుంచి బయటకు వచ్చానన్నారు. కోటరీ కారణంగానే తాను జగన్‌కు దూరమయ్యానని చెప్పుకొచ్చారు.

**భవిష్యత్‌లో ఆ పార్టీలోకి వెళ్లే ఆలోచన లేదు..**

కోటరీ మాటలు వినొద్దని తాను జగన్‌కు చెప్పానని.. భవిష్యత్‌లో మళ్లీ ఆ పార్టీలోకి వెళ్లే అవకాశం లేదన్నారు. విరిగిన మనసు మళ్లీ అతుక్కోదని.. ప్రస్తుతం తాను ఏ పార్టీలో చేరాలనేదానిపై నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. నాయకుడనే వ్యక్తి చెప్పుడు మాటలు వినొద్దని.. అలాంటి వ్యక్తి నాయకుడే కాదన్నారు. ప్రజలు, పార్టీకి నష్టపోకతప్పదని.. తనకు, జగన్‌కు మధ్య కొందరు విభేదాలు సృష్టించారన్నారు. కోటరీకి అనుకూలంగా ఉంటేనే జగన్ వద్దకు తీసుకెళ్తారని.. జగన్ వద్దకు వెళ్లాలంటే కోటరీకి లాభం చేకూర్చాల్సిందేనన్నారు. పార్టీ నుంచి బయటకు వచ్చినా జగన్ బాగుండాలని తాను కోరుకుంటున్నానని విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఎవరు నిజాలు చెబుతున్నారో.. ఎవరు అబద్ధాలు చెబుతున్నారో అర్థం చేసుకొని.. కోటరీ నుంచి బయటపడాలన్నారు. జగన్‌తో మాట్లాడిన సందర్భంలోనూ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్లు గుర్తు చేశారు. తనకు పార్టీలో అని పదవులు ఇచ్చారని.. దాన్ని కాదనడం లేదని, కానీ తనను ఎన్నో విధాలా అవమానించారని, కష్టపెట్టారని వాపోయారు. పార్టీలో ఉండాలని జగన్ కోరినా తాను అందుకు ఒప్పుకోలేదన్నారు.

**బదిలీ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ సుబ్బారెడ్డి తనయుడే.. :**

కాకినాడ పోర్టుల బదిలీ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అన్నీ వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డేనని విజయ సాయిరెడ్డి వ్యాఖ్యానించారు. తనకు ఈ కేసులో సంబంధం లేదన్నారు. ఈ వ్యవహారంలో కీలక వ్యక్తి విక్రాంత్ రెడ్డి.. సుబ్బారెడ్డి తనయుడిగానే విక్రాంత్ రెడ్డి తనకు తెలుసని సీఐడీ అధికారులకు చెప్పినట్లు తెలిపారు. కామన్ ఫ్రెండ్ ద్వారా కేవీ రావును విక్రాంత్ రెడ్డికి పరిచయం చేశానని.. పోర్టు యజమాని కేవీరావుతో తనకు ఎలాంటి లావాదేవీలు జరుగలేదన్నారు. జగన్‌ను కాపాడేందుకు మీరంతా ప్రయత్నిస్తున్నారా? అని సీఐడీ అధికారులు ప్రశ్నించారని.. ఈ కేసుతో జగన్‌కు సంబంధం లేదని చెప్పానన్నారు. కేవీ రావుకు, వైవీ సుబ్బారెడ్డికి మంచి సాన్నిహిత్యం ఉందన్నారు.

**ఇప్పుడు దేవుడిపైనే భక్తి.. :**

సుబ్బారెడ్డి అమెరికాకు ఎప్పుడు వెళ్లినా కాలిఫోర్నియాలో కేవీ రావుకు చెందిన ఓ రాజభవనంలో ఉండేవారని. పోర్టు వ్యవహారంతో జగన్‌కు ఏమాత్రం సంబంధం లేదని.. ఇది రాజకీయ ప్రేరేపితమైన కేసు అని స్పష్టం చేశారు. ఆది నుంచి అంతం వరకు పోర్టు వాటాల వ్యవహారాన్ని డీల్ చేసింది విక్రాంత్ రెడ్డేనని.. కామన్ ఫ్రెండ్స్‌తో కేవీ రావు చెప్పారన్నారు. ఈ వ్యవహారం గురించి తనకు పూర్తి అవగాహన ఉందని, సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానన్నారు. కేవీ రావు రాజకీయ బ్రోకర్ అని.. ఆయనంటే తనకు అసహ్యమన్నారు. తాను వ్యవసాయం చేసుకుంటున్నానని.. ఇప్పుడు అదే పనిలో ఉన్నానన్నారు. గతంలో నాయకుడిపై భక్తి ఉండేదని.. ప్రస్తుతం దేవుడిపై భక్తి ఉందని చెప్పారు. తాను ప్రలోభాలకు లొంగిపోయానని జగన్ అన్నారని.. తాను ప్రలోభాలకు లొంగలేదన్నారు. భవిష్యత్‌లో తనపై విమర్శలు, ఆరోపణలు చేసినా పట్టించుకోనని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

## టీచర్లకు ఇక ...

రాబోయే నాలుగేళ్లలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనికి ప్రధాన కారణం జీవో 117 అని లోకేశ్ పేర్కొన్నారు. ఈ జీవో కారణంగానే అనేక పాఠశాలలు మూతపడ్డాయని, సింగిల్ టీచర్ పాఠశాలల సంఖ్య పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం రికార్డులను తారుమారు చేసిందని, డ్రాప్ బాక్స్ వ్యవస్థ ద్వారా లక్షల మంది విద్యార్థుల వివరాలను తప్పుగా చూపించారని ఆరోపించారు. దీనివల్ల డ్రాపౌట్ రేటు 12.5%కి పెరిగిందని తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనులకు నిధులు విడుదల చేస్తామని, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ, నోట్ బుక్స్, చిక్కీలు, గుడ్లు వంటి వాటిపై గత ప్రభుత్వం నాయకుల ఫోటోలు వేసుకుందని విమర్శించారు. ప్రస్తుతం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్కూల్ కిట్లు అందిస్తున్నామని, వాటిపై ఎలాంటి రాజకీయ రంగులు, నాయకుల ఫోటోలు ఉండవని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పిల్లల పుస్తకాల బరువు తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని, సెమిస్టర్ విధానంలో మొదటి సెమిస్టర్ కు రెండు పుస్తకాలు, రెండో సెమిస్టర్ కు రెండు పుస్తకాలు చొప్పున అందిస్తామని తెలిపారు. సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. టోఫెల్ విధానం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, ఐబీ స్కూల్స్ కోసం గత ప్రభుత్వం రూ.5 కోట్లు వృథా చేసిందని ఆరోపించారు. ఉన్నత విద్యారంగంలోనూ సంస్కర ణలు తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని లోకేశ్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,282 పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే రిక్రూట్ మెంట్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు ఒక యూనిఫైడ్ చట్టం తీసుకువస్తామని, తద్వారా వాటి కార్యకలాపాల్లో మరింత పారదర్శకత ఉంటుందని చెప్పారు. నూతన విద్యా విధానంలో భాగంగా డీప్ టెక్ యూనివర్సిటీ, ఇండియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చివరగా, విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ సహకరించాలని మంత్రి లోకేశ్ కోరారు.

## రాష్ట్ర వైద్య, విద్యను కూడా...



ఖర్చు చేశారని తెలిపారు. మిగిలిన నిధుల్ని జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. దాని కారణంగా రాష్ట్రం 2500 మెడికల్ సీట్లు మూల్యంగా చెల్లించాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే జగన్ కుట్ర అర్థమవుతోందన్నారు. 5 మెడికల్ కాలేజీలలో అరకొర మౌలిక వసతులతో, కేవలం పేరు కోసం ఆర్భాటంగా తరగతులు ప్రారంభించారని విమర్శించారు. చదువు చెప్పడానికి అధ్యాపకులు లేరు.. సేవలందించడానికి నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది లేరన్నారు. బాలికలు ఉండడానికి వసతి భవనాల్లేవన్నారు. పులివెందుల కళాశాలకు ప్రజాధనం రూ.300 కోట్లు ఖర్చు పెట్టిన జగన్, మదనపల్లిలో రూ.500 కోట్లకు గాను రూ.30 కోట్లు కుడా ఖర్చు పెట్టలేదన్నారు. నర్సీపట్నంకు కేవలం 2 శాతం నిధులు, పాలకొల్లు కాలేజీకి సున్నా నిధులు ఖర్చు పెట్టారని మండిపడ్డారు. అన్ని మెడికల్ కాలేజీల పరిస్థితి ఇదే అని తెలిపారు. గిరిజన ప్రాంతంలో పార్వతీపురం కాలేజీ పట్ల చిత్తశుద్ధి లేని గత ప్రభుత్వం టెండర్లు కూడా పిలువలేదన్నారు. నిధులు ఖర్చు పెట్టకుండా, భవనాలు నిర్మించకుండా, బోధనా సిబ్బందికి నోటిఫికేషన్ ఇవ్వకుండా మెడికల్ కాలేజీలెలా ప్రారంభించాలని ప్రశ్నించారు. ఎలా నాణ్యమైన వైద్యవిద్యను బోధించాలని నిలదీశారు. నాలుగేళ్లలో గుర్రం నాడా మాత్రం తెచ్చి, ఏడాదిలో గుర్రం ఎందుకు తేలేదని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. మాజీ సీఎం చేతకానితనం ఇవాళ వైద్యవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు శాపంలా మారిందన్నారు. మరీ ముఖ్యంగా జీవో 108 తెచ్చి పేదలకు ప్రభుత్వ కళాశాలల్లో రూ.15,000 లకు అందాల్సిన వైద్యవిద్యను రూ. 25 లక్షల దాకా పెంచిన పేదల వ్యతిరేకి పెత్తందారు జగన్ అని దుయ్యబట్టారు. ఏ మెడికల్ కాలేజీ పురోగతి చూసినా ఏమున్నది గర్వకారణం, సమస్త కాలేజీలు పునాదులకే పరిమితమని.. ఇదీ నాలుగేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకమంటూ విరుచుకుపడ్డారు. మదనపల్లి, ఆదోని, అమలాపురం, బాపట్ల, పెనుకొండ, పాలకొల్లు వైద్య కళాశాలల పురోగతి చూస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. వీటిలో వైద్యవిద్యను ఎలా చెప్పాలో జగన్‌మోహన్ రెడ్డే చెప్పాలని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు.

## ప్రతిపక్షంలో కూర్చోవటం...

వచ్చాక వ్యవస్థలు మొత్తం నిర్వీర్యం అయ్యాయని జగన్ ఆరోపించారు. ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు ఏడాదికి రూ. 2800 కోట్లు కావాలని, వసతి దీవెనకు రూ. 1100 కోట్లు కావాలని అన్నారు. కూటమి ప్రభుత్వం గత ఏడాది రూ. 700 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. పిల్లలకు కావలసిన కేటాయింపులు చేయాల్సింది పోయి వారిని ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. వైసీపీ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రజల గొంతుకగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇవాళ పోరుబాటలో పాల్గొంటున్న యువత, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నేళ్లుగా వైసీపీతో కలసి నడుస్తున్నా ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని జగన్మోహన్ రెడ్డి అన్నారు.

**వైసీపీ యువత పోరు :**

కాగా గత వైసీపీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి ఇప్పుడు యువత పోరు పేరిట నాటకాలు ఆడుతోందని టీడీపీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి, విజయనగరం రీజియన్ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర ధ్వజమెత్తారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. విద్యా వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో ఈ ఏడాది ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్లు చెల్లించిందన్నారు. ఇంకా వైసీపీ హయాంలో పేరుకుపోయిన బకాయిలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడతల వారీగా చెల్లిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి ఖజానాను ఖాళీ చేసిందని, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి యువత పోరు పేరిట కొత్త నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని, రహదారులకు గోతులు కూడా పూడ్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారులకు మరమ్మతులు చేసినట్టు చెప్పారు. వైసీపీ పాలన వల్ల రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు.



## ప్రసన్న అగ్ని మారమ్మ 45వ సంవత్సర ....
# బ్రహ్మోత్సవ కార్యక్రమం ప్రారంభం



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 12: కుప్పం మున్సిపల్ పరిధిలోని దళవాయి కొత్తపల్లి గ్రామంలో, బుధవారం ఉదయం శ్రీ ప్రసన్న అగ్ని మారమ్మ 45వ సంవత్సర బ్రహ్మోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 19.3.2025,%శీ% 28.3.2025. కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో నాయకులు, మనీ, సోము కృష్ణ, చిట్టి, నంజుండప్ప, శివాజీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో ట్రిపుల్ ఐటీ....
# ఏర్పాటు చేయాలి
### ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 12: రాష్ట్రంలో ట్రిపుల్ ఐటి ఇప్పటికే కడప, శ్రీకాకుళం, నూజివీడు, ఒంగోలులో ఉన్నాయి. చిత్తూరులో ట్రిపుల్ ఐటి లేదని వాటిని చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో సుమారు 600 పైచిలుకు ఎకరాల్లో ద్రావిడ విశ్వవిద్యాలయం నెలకొని ఉందని, అందులో ట్రిపుల్ ఐటి ఏర్పాటుచేసి చిత్తూరు, అన్నమయ్య జిల్లా వాసులకు ట్రిపుల్ ఐటి విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మండలి సమావేశంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని కోరారు.

## బి ఆర్ డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వారిచే.....
# మెగా ఉచిత వైద్య శిబిరం



శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్ మార్చి 12: రాళ్ళబూదుగూరు శ్రీకోదండ రామ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 14 శుక్రవారం రథోత్సవ సందర్భంగా బి ఆర్ డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు మరియు వీరి వైద్య బృందంచే రాళ్ళ బూదుగూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును. ఈ శిబిరంలో వైద్యుల సలహా మేరకు ఉచితంగా బీపీ షుగర్ పరీక్ష చేయబడును.ఈ శిభిరం లో శస్త్ర చికిత్స కు ఎంపిక అయిన రోగులకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఈ. హెచ్. ఎస్ .స్కీమ్ నందు ఉచితంగా చికిత్సలు చేయబడును. అలాగే ఆరోగ్యశ్రీకి వర్తించని కేసులను కూడా బీ.ఆర్.డి.ఆసుపత్రిలో రాయితీతో ఆపరేషన్లు చేయబడునని ఈ సంద ర్భంగా డాక్టర్ సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున ఈ సదావ కాశం ను రాళ్ళ బూదుగూరు మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్విని యోగం చేసుకో వాలి అని కోరారు.

## శ్రీసిటీని సందర్శించిన....
# ఏపీఐఐసీ చైర్మన్




శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపా యాల కల్పనా సంస్థ (ఏపీఐఐసీ) చైర్మన్ ఎం.రామరాజు శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ డైరెక్టర్ ముకుంద రెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. రామ రాజు ఎంతో ఆసక్తితో శ్రీసిటీలోని వివిధ అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం శ్రీసిటీ పరిసరాలలో పర్యటించి పారిశ్రామిక కార్యకలాపాలను వీక్షించారు. పెప్సికో పరిశ్రమను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. రామరాజు పర్యటనను తాము గౌరవప్రదంగా భావిస్తు న్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఏపీఐ ఐసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇది మొట్టమొదటి శ్రీసిటీ సంద ర్శన కాగా, ఆయన పరిశీలనలు, సూచన లు తమకెంతో విలువైనదంటూ తన సందే శంలో పేర్కొన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ తో పాటు ఏపీఐఐసి జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## నియోజకవర్గ టిడిపి సలహాదారు ....
# నరేష్ ఆచారి జన్మదిన వేడుకలు

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: కుప్పం నియోజకవర్గం టిడిపి సలహాదారు నరేష్ ఆచారి జన్మదిన వేడుకలను పుర స్కరించుకొని ఆయనను కలిసిన విశ్వ బ్రాహ్మణ సంఘం కుప్పం నియోజకవర్గం అధ్యక్షులు సంతోష్ కుమార్,విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యరాజ్, సంఘసభ్యులు తదితరులు పాల్గొని, ఆయనకు పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేశారు.



## ద్రావిడ విశ్వవిద్యాలయంలో.....
# “పురాతన రాతప్రతుల ప్రాముఖ్యతా అవగాహనా సదస్సు” కార్యక్రమం






గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలం లోని ద్రావిడ విశ్వవిద్యాలయం లోని జానపద విజ్ఞాన గిరిజన అధ్యయన శాఖ “పురాతన రాతప్రతుల ప్రాము ఖ్యతా అవగాహనా సదస్సు” ను నేషనల్ మిషన్ మాన్యు స్క్రిప్ట్స్,ఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ సదస్సు ప్రారంభో త్సవం ఘనంగా ప్రారంభమ్కెంది. ఈ జాతీయ సదస్సుకు సంచాలకులుగా ఆచార్య కె.శ్యామల వ్యవహరిం చారు. ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఎమ్. దొర స్వామి మాట్లాడుతూ భారతదేశంలో వేదసా హిత్యం,పురాణాలు,స్మృతులు వున్నాయ ని గుర్తుచేశారు. ప్రాచీన మాన్యుస్క్రిప్టుల ను సేకరించాల్సి న అవసరం ఉందని, వాటిపై పరిశోధ నలు జరగవలసి ఉందని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు.కన్నడ విశ్వ విద్యాలయ పూర్వ ఉపాధ్యక్షులు ఆచార్య హెచ్.సి. బోరులిం గయ్య ప్రాచీన కాలంలో వచ్చిన మాన్యు స్క్రిప్టులు అంతరించి పోతున్నాయి. తరి గిపోని వారసత్వ సంపద అందులో వుంది వాటిని సేకరించి భద్రపర చాలన్నారు. వీటిని భద్రపరచాల్సి న సమయం ఆసన్న మయిందని తెలియ జేశారు.పాండిచ్చేరి విశ్వవిద్యాలయం నుండి ఆత్మీయ అతిథి గా విచ్చేసిన ఆచార్య ఎ.చల్లా పెరుమాల్ ప్రసంగి స్తూ మాన్యుస్క్రిప్టు గొప్పతనం తెలియ జేశా రు. ఆచార్య గూడూరు మనోజ, పాలమూ రు విశ్వవిద్యాలయం ఆచార్యులు, ప్రాచీన ధ్వని ఫౌండర్ ప్రసంగిస్తూ గోండుల లిపిని వారినుండి గ్రహించి గోండి భాషకు అస్తి త్వం కల్పించిన విధానాలను వివరించారు. గోండుల లిపిని డిజిట లైజేషన్ చేయడం జరిగిన అంశాల ను వివరించారు.గోండులు భాషా పరంగా మనకు చాలానే ఇచ్చారు. అయితే మనం వారికేమిస్తున్నామో ఆలోచించాలని అంద రిని ఆవిధంగా పనిచేయాలని తెలియ జేశారు. కీలకోపా న్యాసం అందించిన ఆచార్య జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ నేటి సమా జంలో తెలుగు స్క్రిప్టోరియా, నోటితోనే లిపిని సృష్టించే సాంకేతిక పరిజ్ఞానం కలి గున్నాం. ఇలాంటి పరిస్థితులలో పురా తన మాన్యుస్క్రిప్టుల లో దాగు న్నవి అంతరించిపోతున్నాయని వాటి ని రక్షిం చుకోవాల్సిన అవసరముంద ని తెలియ జేశారు.పల్నాటి వీరచరిత్ర, కాట మరాజు కథ నేడు పూర్తిగా లభిస్తున్నాయి. అంత రించిపోతున్న ప్రాచీన సంస్కృతి పరిరక్షణ చేసుకో వాలంటే మాన్యుస్క్రిప్టు ను అధ్య యనం చేయాలి.ఇప్పటివరకు లభించిన మాన్యుస్క్రిప్టులు 2,60,000 వున్నాయి. అందులో తెలుగు దాదాపు 200 వున్నా యి. నల్గొండ,ఆదిలాబాద్ జిల్లాలో మతా లున్నాయి.అక్కడ కొంత మంది గురువులు మాన్యుస్క్రిప్టులు రాస్తుం టారు. వారిని ఆశ్రితకులాలని, భిక్షకు లని అంటున్నాం. అలా అనడం వలన వారిలో న్యూనతా భావం నెల కొంది. రాసేవాళ్లు అంతరించి పోతున్నారు. చర్మాన్ని రాతప్రతులుగా వాడే సంప్రదా యంవుంది. నశించి పోకుం డా చూసుకొనే సాంకేతికమైన పరిజ్ఞానం కలిగున్నారు. ఎల్లమ్మ, సమ్మక్క, సారక్క సమాజంకోసం ఎంతో కృషిచేశారు. ఇరాన్ వంటి దేశాలు మాన్యుస్క్రిప్టులు వున్నా యోమోనని పరిశోధనలు చేస్తున్నా రు. గోండులు తమ భాషకు లిపిని కనుగొని గ్రంథాలను రచిస్తున్నారు. మాన్యుస్క్రి ప్టులను సేకరిం చడం వలన ప్రాచీన వారసత్వ సంపదను భావితరాలవారికి అందించగలుగు తామ ని తెలియజేశారు. ద్రావిడ విశ్వ విద్యాల యరిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ మాన్యుస్క్రిప్టులు , కైఫీయ తులు మన దేశ సంస్కృతిని తెలియజేస్తాయి.సదస్సు సంచాలకులు ఆచార్య కె.శ్యామల మాన్యు స్క్రిప్టు ల పై పరిశోధన చేయాల్సిన అవ సర ముందని తెలియ జేశారు.ఈ సదస్సు లో వివిధప్రాంతాల నుండి విచ్చేసిన పత్ర సమర్పకులు పాల్గొ న్నారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, అధ్యా పకేతరులు, పరి శోదక విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ......
# ప్రభుత్వ ఉన్నత పాటశాలలో వార్షికోత్సవం వేడుకలు

శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శాంతిపురం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాటశాలలో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు,కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ చైర్మన్ డా.ఎం.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు ఎలా రాయాలి అని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదివే 109 మంది పదవ తరగతి విద్యార్థు లకు అట్టలు,పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు,పాఠశాల చైర్మన్, ఆవుల రవీంద్ర, రమణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## కుప్పం గవర్నమెంట్ హాస్పిటల్ ....
# ఆవరణలో ప్రపంచ కిడ్నీ దినోత్సవ సంబరాలు....






కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించు కొని కుప్పం గవర్నమెంట్ హాస్పిటల్ లో అపోలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కుప్పం కడా పి.డి.వికాస్ మర్మత్ , డా.బి. ఆర్. సురేష్ బాబు ,టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ,కుప్పం మెడికల్ సూపరిండెంట్ విజయ్ కుమారి,డా. ప్రభాకర్,లైన్స్ క్లబ్ అడ్వైజర్ డా.ఎ.మహేష్, అపోలో డయాల సిస్ సెంటర్ మేనేజర్ సుబ్రహ్మణ్యం,కుప్పం నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.వికాస్ మరమ్మత్ మాట్లాడు తూ ఆరోగ్యమే మహాభాగ్యం. శరీరంలో కిడ్నీ వ్యవస్థ చాల ముఖ్యమైనదని కావున దానిని కాపాడుకోవాలని, మధుమేహం %ు% అధిక రక్తపోటు కిడ్నీ సమస్యలకు ముఖ్య కారణమని కావున అది రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డా. సురేష్ బాబు మాట్లాడుతూ నేడు యువ తలో చైతన్యం లోపించిందని, మత్తుకు బానిస అవుతున్నారని దీని ద్వారా అనేక విధాలుగా మూత్రపిండాలకు హాని కలుగు తుందని, ప్రజలు తమ ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవడానికి శ్రద్ధ చూపాలని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మిగిలిన వక్తల ప్రసంగం ఆకట్టుకుంది. కుప్పం నర్సింగ్ కళాశాల విద్యార్థినులు చేసిన నాటకం మరియు సుబ్రహ్మణ్యం, మేజిక్ షో అందరిని ఆకట్టుకుంది.

## ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో వాటర్ ఎయిడ్ స్వచ్ఛంద
## సంస్థ సహకారంతో 12లక్షల డ్రైనేజీ వ్యవస్థ పనులకు.....
# శ్రీకారం చుట్టిన సర్పంచ్ చంద్రశేఖర్





గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి12: గంగవరంమండలం కీలపట్ల పంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్ బుధవారం మీడియా తో మాట్లాడారు. కురప్పల్లి గ్రామం నందు డ్రైనేజీ సమస్యతో ప్రజలు నానా ఇబ్బం దులు ఎదుర్కొంటున్న విషయాన్ని వాటర్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థకు వివరించడం జరిగింది. వెంటనే స్పందించిన సంస్థకు సంబంధించిన డిస్ట్రిక్ - కో ఆర్డినేటర్ మరియు వారి సిబ్బంది గ్రామాన్ని సంద ర్శించారు. అలాగే డ్రైనేజ్ వాటర్ చెరువు లో కలవకుండా పరిష్కార మార్గాలు కను గొంటున్నాము వీటన్నిటికీ సుమారు 12 లక్షలు ఖర్చు అవుతుందని 10 లక్షలు వాటర్ ఎయిడ్ సంస్థ చెల్లిస్తూ రెండు లక్షలు పంచాయతీ నిదులతో సమస్యను పరిష్కరించబోతున్నామని తెలిపారు. ఇందులో వాటర్ ఎయిడ్ సంస్థ డిసి శివ శంకర్ ప్రసాద్.బి ట్సి సిస్ ఐ ఎస్ అశోక్ , కమ్యూనిటీ ఫెసిలిటేటర్ మంజుల, చంద్రశేఖర్, సెక్రటరీ హేమలత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దువ్వాడ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోండి
### కొట్టే సాయి జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి




శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం శ్రీకాళహస్తి డి.ఎస్.పి నరసింహ మూర్తి పిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొట్టే సాయి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా దూషిస్తూ 50 కోట్లు తీసుకుంటున్నాడు అని అలాగే జనసేన కార్యకర్తలను సైకోలు అని మాట్లాడటం తగదు అని చెప్పారు. ఓడిపోయిన వైసీపీ నాయకులే ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ దూషించడం వల్లనే మేము ఒడిపోయాము అని బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. అని,కానీ ఇంకా కొంత మంది నాయకులకు బుద్ధి రాలేదు అని,ఇకనైనా నోరు అదుపు లో పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే జనసైనికులు అందరూ తగిన శాస్తి చేయవలసి ఉంటుంది చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్,గరికపాటి చంద్ర, చిరంజీవి, అరిగల వేణు,పగడాల ప్రతాప్,ఢిల్లీ బాబు,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు బహుమతులు అందజేసిన ....
# డా.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 12: వి.కోట మండలం,కరిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వారు బుధవారం రోజున నిర్వహించిన 10వ తరగతి వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డా.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో పాఠశాల విధ్య చాలా ముఖ్యమైనదని సమాజంలో సగర్వంగా తల ఎత్తుకొని గౌరవప్రదమైన స్థానాన్ని ఇచ్చే శక్తీ ఒక విధ్యకు మాత్రమే ఉందని అలాంటి విధ్య పట్ల ఏ ఒక్క విద్యార్థి నిర్లక్ష్యం చేయరాదని తెలియజేస్తూ,పదవ తరగతి విద్యార్థులు రాబోవు పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత తీసుకురావాలని తెలియజేసారు.తదుపరి కార్యక్రమంలో భాగంగా విధ్యా సంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మరియు పలు క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాదాపు 144మందికి బహుమతులతోపాటు పరీక్షల సమయంలో కావలసినటువంటి పెన్నులు ప్యాడ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్నాథం,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సురేంద్ర రావు, పాఠశాల కమిటీ చైర్మన్ జై చంద్ర,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ....
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: వెదురుకుప్పం మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ విగ్రహం దగ్గర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్పిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యం





సదుం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 12: విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్య మవుతుందని ఎంఈఓ సిద్ధరామయ్య అన్నారు. సదుం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రానున్న పరీక్ష ల్లో మంచి మార్కులు సాధించి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని అన్నారు. హెచ్ఎం జయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభివృద్ధికి సహకరించిన దాతలు అందరికీ అభినం దనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి రూ 2 లక్షల 32, 645 రూపాయలు పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరి అందించారన్నారు. విద్యార్థులకు రూ 6000 విలువచేసే రైటింగ్ ఫ్యాడ్ లను రమా మహేశ్వర్ రెడ్డి అందించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రిటైర్డ్ హెచ్ఎం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్య ను అభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో రాణించారని అన్నారు. పూర్వ విద్యార్థులు రాష్ట్రస్థాయి నాయకులు గా,శాస్త్రవేత్తలుగా, ప్రొఫెసర్లు గా,ఇంజనీర్లుగా,ఉపాధ్యాయులుగా వివిధ రంగాల్లో రాణించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మీరు ఉన్నత శిఖరాలను అధిరో హించాలని అభిలాషించారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓ 2 దామోదర్,ఎన్ కృష్ణా రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి14న నారా భువనేశ్వరి...
## కుప్పం పర్యటన



శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మార్చి 14 శుక్రవారం కుప్పం నియోజకవర్గంలో పర్యటన భాగంగా శాంతిపురం మండలం రాళ్ళబూదుగురు శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం లో మధ్యాహ్నం 12:15 గం పూజా కార్యక్రమం లో పాల్గొని బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవంలో మధ్యాహ్న ం12:15 నుండీ 12.45 ని.వరకు పాల్గొంటారు. అనంతరం కదిరిముత్తన పల్లి సిద్దేశ్వర దేవాలయం లో మధ్యాహ్నం 1: 30 గంటలకి పూజ కార్యక్రమంలో పాల్గొని సిద్దేశ్వర పెద్దదేవర జాతరలో 1.30 నుండి 3:30 గం లకి భువనేశ్వరి పాల్గొననున్నారు పది సంవత్సరాలకు ఒకసారి కురుబ కులస్తులు అత్యంత వైభవంగా ఈ జాతర జరుపుకుంటారు. అనంతరం అక్కడి నుండి బెంగుళూరు ఎయిర్పోర్ట్ కి తిరుగు ప్రయాణం కానున్నారు.

## ఏక సభ్య కమిషన్ నివేదికను....
## రద్దు చేయాలి



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: అన్నమయ్య జిల్లా పీలేరు ఎస్సీ వర్గీకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజాన్ మిశ్రా ఏకసభ్య కమీషన్ నివేదికను రద్దు చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుమ్మల ధరణి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీలేరులో జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు రాష్ట్ర జనాభా 20% ఉన్న మాలలకు 7.5% కుదించి నాలుగు శాతం ఉన్న మాదిగలకు 6.5% చేయడం జరిగిందన్నారు దీనివలన మాలలకు అన్యాయం జరుగుతుందన్నారు మూడు శాతం ఉన్న ఢిల్లీ సామాజివర్గమునకు ఒక చేత మాత్రమే నివేదికలో కేటాయించి వారికి అన్యాయం చేశారన్నారు మొత్తం రిజర్వేషన్ల వర్గీకరణ వల్ల మొత్తం దళిత కులాలకు అన్యాయం జరుగుతుందన్నారు సభ కమిషన్ నివేదిక రాజ్యాంగ నిబంధన నిబంధనలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించే విధంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ కార్తీక్ నేల మనోజ్ కుమార్ ప్రభుదేవా దుబ్బా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో...
## రైతులకు శిక్షణ



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: అన్నమయ్య జిల్లా పీలేరు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు సంబంధించి మామిడి తోట లో పూతపోతా మరియు కింద దశలో తీసుకోవాలా జాగ్రత్తలను మండలంలోని కాకులారం పల్లి పంచాయ తీలో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యం లో జరిగింది ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో తేనే మంచు పురుగు తామర పురుగులు తెగుళ్లు ఆశించడానికి అవకాశం ఉందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శాఖ అధికారి కుమార్ రెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్ రమాదేవి మరియు ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి లో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం, వార్షి కోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆటపాటలతో అలరించారు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ప్రధానో పాధ్యాయులు ప్రసంగిస్తూ బాగా చదివి మంచి మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కమిటీ చైర్మన్ సుధాకర్ ప్రసంగిస్తూ ఉత్తమమైన జీవితాన్ని మీరు అనుభవించాలంటే చదువులో రాణించాల ని తెలియజేశారు జ్ఞాన జ్యోతి ట్యుటోరి యల్స్ నిర్వాహకులు జే ప్రభాకర్, డి రోహిత్ వీరి స్నేహితుడు సుజన్ రాజు దాతృత్వముతో పదవ తరగతి విద్యార్థు లకు పరీక్షల దృష్ట్యా పరీక్షా సామాగ్రిని దాదాపుగా 15 వేల రూపాయల సామాగ్రిని అందించి ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. సుజన్ రాజు ఆయన చేసే సేవా కార్యక్ర మాలు ఎక్కడ చెప్పుకోడు ఎక్కడికి రాడు ఆయన మిత్ర బృందం ద్వారానే సహాయం చేస్తున్నాడు అదేవిధంగా ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం తెచ్చుకున్న విద్యార్థికి 5000 రూపాయల ను రెండవ స్థానం తెచ్చుకున్న విద్యార్థికి 3,000 రూపాయలను మూడవ స్థానం తెచ్చుకున్న విద్యార్థికి ?2000 ఆర్థిక సాయం చేస్తానని చెప్పాడు వీరి దాతృ త్వాన్ని ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.



# భక్తిశ్రద్ధలతో సత్యమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 12: చౌడేపల్లి మండలంలోని పెద్ద కొండ మర్రి పంచాయతీ నాగిరెడ్డిపల్లి లో గ్రామ దేవత సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో పూజా సామాగ్రి తో అమ్మవారిని అలంకరించి పురవీధులలో చెక్కభజనలు కోలాటాలు వాయిద్యాలు నడుమ సత్తెమ్మ తల్లిని గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు " డా "పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు హరినాధ ఆచారి స్వామి, మహేష్ ఆచారి స్వామి సత్యమ్మ తల్లికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాల నడుమ పూజలు జరిపి, హెూమాలు నిర్వహించారు. మాజీ మంత్రి వెంట పూజా కార్యక్రమాల్లో గుంజా నరసింహారెడ్డి, గుంజ రెడ్డప్ప రెడ్డి, వెంకటరమణారెడ్డి ,సుబ్రమణ్యం రెడ్డి ,నారాయణరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మునస్వామి రెడ్డి గ్రామస్తులు



తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో సత్యమ్మ తల్లి నీ నెలకొల్ప దలచిన వారు స్వామి హరినాధ ఆచారి 9000047575 నెంబర్ కు సంప్రదించవచ్చని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# సింహ వాహనంపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి గ్రామోత్సవం

కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల లో 5వ రోజు బుధవారం కొంగు బంగారం లా కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి శేషవాహనంపై గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యే కంగా అలంకరించి,పూజలు జరిపి గ్రామో త్సవం నిర్వహించారు.స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమ ర్పించి మహా మంగళహారతి గావించారు. స్వామివారిని గ్రామోత్సవంలో గ్రామంలో మహిళలు కర్పూర హారతులతో స్వామి వారికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చు కున్నారు.భక్తులకుదర్శనమిచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యు లు వేద



పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామోత్సవంలో స్వామి వారి వెంట చెక్కభజనలు కోలాటాలతో అంగరంగ వైభవంగా స్వామివారిని ఊరే గించారు. స్వామి వారి పల్లకిని నలుమూ లాల నుంచి భక్తులు మోయడం ఎంతో విశేషకరం.ఉభయదారులుగా కల్లూరు ఆర్యవైశ్య సంఘం వారు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# " ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం "

కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 12: పులిచెర్ల మండలం కల్లూరుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం "పాఠశాల వార్షికోత్సవం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోముఖ్య అతిథిగా శ్రీవెంకటే శ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత తెలుగు ఆచార్యులు డాక్టర్ రాసాని వెంకట్రామయ్య ( వి.ఆర్.రాసాని) విచ్చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత తెలుగు ఆచార్య లు డాక్టర్ రాసాని వెంకట్రామయ్య (వి.ఆర్. రాసాని మాట్లాడుతూ విద్యార్థులు విలు వలతో కూడిన విద్యను అభ్యసించాలని , దానిని అభ్యసించడానికి మంచి పుస్తకాల ను చదవాలని ,మంచి పుస్తకాలు చదవడం ఒక అలవాటుగా మార్చుకుంటే అప్పుడే విద్యార్థులుసమాజాన్ని ,ఉపాధ్యాయులను,తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకుం టారని అన్నారు.ఈ కార్యక్రమంలో అతిథు లు ఎస్ఎంసి చైర్మన్ అశ్రూఫ్,వైద్యాధికారి ణి ఉమాదేవి,కేంద్ర ప్రభుత్వంలో సైంటిఫిక్ రీసెర్చ్




సైంటిస్ట్ గా పనిచేసిన విశ్రాంత సైంటిస్ట్ వెంకటాచలం,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సాంస్కృతిక కార్యక్రమాలతో ...
# విద్యార్థుల్లో కళా నైపుణ్యం పెంపొం దించవచ్చు





కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: ప్రతి విద్యార్థి సాంస్కృతి కార్యక్రమాలతో కళానైపుణ్యాన్ని పెంపొందించవచ్చని హెచ్ఎం శ్రీవాణి అన్నారు.పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం పదవ తరగతి వీడ్కోలు సమావేశాన్ని పురస్కరించుకుని మొదటి రోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు ఆనందంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సామాజిక ఐక్యత ,విమర్శనాత్మక ఆలోచన,భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, సృజనాత్మకత,విద్య పట్ల పనితీరు, స్వీయ ఆవిష్కరణ ,సామాజిక నైపుణ్యాలు ,బహుళ సాంస్కృతిక అవగాహన మొదలగు బహుళ ప్రయోజనాలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండలంలో మండలంలో అనేక ప్రాథమిక పాఠశాలలో ....
## విద్యార్థులకు వీడ్కోలు సమావేశాలు.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 12: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపి స్తున్న సందర్భంలో వారికి తమ ఉన్నత పాఠశాల చదువులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు తీపి జ్ఞాపకాలు గుర్తు ఉండే విధంగా ఏర్పాటు చేసుకున్న కార్య క్రమాల్లో భాగంగా వీకోట మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భం గా విద్యార్థులకు అందరికీ అన్ని పాఠశాల ల్లో విందులు వినోదాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అనంతరం విద్యార్థులకు వారు వారు చూపిన ప్రతి భలపై... విద్యార్థులకు జ్ఞాపికలను బహు కరించినారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయ బృందం మరియు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వికెఆర్ వై కాలనీలో .....
## అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట.





వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 12: భూ ఆక్రమణ, నిర్మాణాలు చేపడితే కేసులు తప్పవని హెచ్చరిక.తిరుపతి జిల్లా సత్యవేడు వరదయ్యపాళెం మండలాల సరిహద్దుల్లో పారిశ్రామిక నగరానికి పరిసర ప్రాంతంగా ఉన్నటు వంటి వికెఆర్ వైకాలనీ లో బుధవారం రెవిన్యూ అధికారులు అక్రమ నిర్మా ణాలను అడ్డుకున్నారు. తహ సీల్దారు రాజశేఖర్ ఆదేశాలమేరకు విఆర్వో లు చలపతి,హనీప్,ఇద్దరు తలారిలతో కలిసి వికెఆర్ వై కాలనీ చేరుకుని, నిర్మాణ దశలో ఉన్న కట్టడాల పనుల ను అడ్డుకు న్నారు.ఇక్కడ నిర్మాణా లకు సరైన అను మతులు లేవని పేర్కొన్నారు.ప్రభుత్వ భూముల , అక్రమ నిర్మాణాలకు పాల్పడితే పోలీసు కేసులు తప్పవని ఈ సంద ర్భంగా హెచ్చరించారు. తహసీల్దారు చర్యల పట్ల గ్రామస్తుల హర్షం.గత కొన్ని రోజులుగా ఇక్కడ ఇబ్బందికరంగా మారిన అక్రమ నిర్మాణాలు పై తహసీల్దారు రాజశేఖర్ చర్యలు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అక్రమ నిర్మాణాలు ను అడ్డుకోవ డంలో విశేషకృషి సల్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాటాల కోసం ఎమ్మెల్యే డిమాండ్

ఒంగోలు : ఏపీలో కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. అనవసర విషయాల్లో జోక్యం వద్దు అంటూ సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా సరే కొందరు ఎమ్మెల్యేలు పెడచెవిన పెడుతున్నారు. అధినేత ఆదేశాలను పట్టించుకోవడం లేదు. తాజాగా ఓ ఎమ్మెల్యే వ్యవహార శైలి వివాదాస్పదం అవుతోంది. తన నియోజకవర్గంలో జరుగుతున్న రామాయపట్నం పోర్టు పనుల్లో తనకు వాటాలు కావాల్సిందేనని ఆ ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. అయితే అందుకు ఆ కాంట్రాక్టు సంస్థ నిరాకరించడంతో తన ప్రతాపాన్ని చూపుతున్నారు. పోర్టు నిర్మాణానికి తరలిస్తున్న కంకర, ఇసుక లారీలను అడ్డగిస్తున్నారు. తప్పుడు కేసులతో వేధింపులకు దిగుతున్నారు. ప్రతి ట్రిప్పునకు వెయ్యి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం సీఎం కార్యాలయానికి చేరింది. సీఎంవో నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన ఆ ఎమ్మెల్యే వెనక్కి తగ్గడం లేదు. దందాను కొనసాగిస్తుండడం హాట్ టాపిక్ అవుతోంది.రామాయపట్నం పోర్టు నిర్మాణం పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. పనులను శరవేగంగా పూర్తి చేయాలని ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పోర్టు నిర్మాణంలో దందా జరిగింది. అది పనులపై ప్రభావం చూపింది. ఆ పరిస్థితి లేకుండా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. స్వయంగా టిడిపి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సరికొత్త దందాకు దిగినట్లు టిడిపి అనుకూల మీడియాలోనే ప్రచారం ప్రారంభమైంది.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036